క్లుప్తంగా

అన్నివర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



మోపాల్: రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నాపూర్, బాడ్సి, సింగంపల్లి గ్రామాలకు చెందిన పది మంది బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోలేని బాధితులకు సీఎంఆర్ఎఫ్ వరంగా మారిందని అన్నారు. కార్యక్రమంలో బాడ్సి సొసైటీ చైర్మన్ నిమ్మల మోహన్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పోశెట్టి, నాయకులు శేరు మల్లయ్య, జగదీశ్ రెడ్డి, చాకలి లింగం, నర్సయ్య, పల్లికొండ పోశెట్టి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చాలా గొప్పది



నిజామాబాద్ నాగారం: అన్ని దానాల కన్న రక్తదానం చాలా గొప్పదని రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ అధ్యక్షుడు పాకాల నరసింహరావు అన్నారు. శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్ వారి అభ్యర్థన మేరకు ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 22 మంది క్లబ్ సభ్యులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలగంగాధర్ తిలక్‌కు ఘన నివాళి



నిజామాబాద్ నాగారం: నగరంలోని దుబ్బలో బాలగంగాధర్ తిలక్ వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి స్థానిక నాయకుడు భరత్‌భూషణ్ పటేల్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు బొట్టు వెంకటేశ్, దయవర్ శ్రీనివాస్, రొయ్యల అభిషేక్, కార్తిక్, క్రాంతికుమార్, నాగార్జున, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగించాలి

ఇందల్వాయి/ నిజామాబాద్ రూరల్: పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని నిజామాబాద్ ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి అన్నారు. ఇందల్వాయి పోలీస్‌స్టేషన్‌ని ఏసీపీ శుక్రవారం తనిఖీ చేశారు. ఎస్సై సందీప్, పోలీస్ సిబ్బంది ఉన్నారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని ఏసీపీ ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి అన్నారు. ఖానాపూర్ ఎక్స్ రోడ్డులో స్థానికుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. సీఐ సురేశ్ కుమార్, రూరల్ ఎస్‌హెచ్‌వో మహ్మద్ ఆరిఫ్, నరేశ్‌గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

5న ఉపాధ్యాయుల ధర్నా

సిరికొండ: విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రంలో ఈ నెల 5న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బాలయ్య కోరారు. ఈ మేరకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రావుట్ల పాఠశాలలో ధర్నా కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దేవిసింగ్, రవి, సుధీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	99,900	వెండి(కిలో)	1,16,500
22 క్యారెట్స్	92,222	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	28	60	గాజరుగడ్డ	40	80
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	50	90
బీరకాయ	40	80	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	60	120	గోబిగడ్డ	15	30
కాకరకాయ	25	50	గోబిపువ్వు	20	40
వంకాయ	30	60	బీట్‌రూట్	25	50
పాలకూర	30	60	కరివేపాకు	40	80
మెంతికూర	30	60	చామగడ్డ	30	60
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	40	80
పుదీనా	50	90	గోరుచిక్కుడు	35	60
క్యాప్సికం	50	90			

–సుభాష్‌నగర్



మోపాల్‌లో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డి



నడిపల్లి జీపీ వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు

విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట

- జిల్లాకు ఇంజినీరింగ్ కళాశాల మంజూరుపై ప్రజాప్రతినిధుల హర్షం
- సీఎం, రూరల్ ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న పార్టీ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్



తెయూ పరిపాలనా భవనం వద్ద నినాదాలు చేస్తున్న ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ నాయకులు

మోపాల్/ డిచ్‌పల్లి/ నిజామాబాద్ రూరల్/ ధర్పల్లి/ ఇందల్వాయి/సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు అన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో జిల్లాకు ఇంజినీరింగ్ కళాశాల మంజూరు కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో సీఎం, రూరల్ ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశా రు. తెయూలో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుతో జిల్లాలోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

మోపాల్ మండల కేంద్రంలో నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి ఆధ్వర్యంలో సీఎం, రూరల్ ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లోల్ల సాయిరెడ్డి, నాయకులు కిరణ్‌రావు, శంకర్, బుచ్చన్న, అనిల్‌రెడ్డి, తూర్పు రాజేశ్, సతీశ్‌రావు, ప్రభు దాస్, మహమూద్, రాకేశ్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలం నడిపల్లి జీపీ కార్యాలయ ఆవరణలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో, డిచ్‌పల్లి మండల కేంద్రంలోని కేఎన్ఆర్ గార్డెన్స్‌లో పార్టీ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం, రూరల్ ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నడిపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కంచెట్టి గంగాధర్, చిన్నోల్ల నర్సయ్య, సొసైటీ చైర్మన్ రాంచందర్‌గౌడ్, నాయకులు డాక్టర్ షాదుల్లా, న్యాస రాజేశ్వర్, డాక్టర్ జహూర్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటస్వామి, సుదర్శన్, ఇబ్రహీం, డిచ్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ డెలిగేట్స్ వాసుబాబు, ధర్మాగౌడ్, శ్యాంసన్, నాయకులు గంగాధర్ గౌడ్, ఆనంద్, భాస్కర్, సొసైటీ చైర్మన్ రామకృష్ణ, సాయరెడ్డి, మురళి, శాంతయ్య, మోహన్‌రెడ్డి, జగదీశ్, లక్ష్మణ్ రెడ్డి, సుదర్శన్, ఏగొండ, బీక్యా, సాగర్, రామకృష్ణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తెయూ పరిపాలనా భవనం ఎదుట ఎన్ఎస్‌యూఐ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహేందర్, ఇర్ఫాన్, శివప్రసాద్, జనార్దన్, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, ధర్పల్లి, ఇందల్వాయి, సిరికొండ మండలాల్లో కాంగ్రెస్ నాయకులు సీఎం, రూరల్ ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

ధర్పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు ఆర్మూర్ బాలరాజ్, చెలిమెల నరసయ్య, మిట్టపల్లి గంగారెడ్డి, సుభాష్, సురేందర్ గౌడ్ పాల్గొన్నారు. ఇందల్వాయిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ దస్ల రాజు పాల్గొన్నారు. సిరికొండలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి, డీసీసీ కార్యదర్శి ఎర్రన్న, దేగాం సాయన్న, మల్లేశ్‌యాదవ్, నర్సారెడ్డి, జనార్దన్, బాకారం సంతోష్, కుందేళ్ల శ్రీనివాస్, ఆసిఫ్, దిగంబర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..

దశాబ్దాల కల నెరవేరింది

నిజామాబాద్ సిటీ: జిల్లాకు ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుతో ఇందూరువాసుల దశాబ్దాల కల నెరవేరిందని పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, నుడా చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు కేశ వేణు అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాకు సాంకేతిక కళాశాల మంజూరు చేయడం ప్రశంసనీయమన్నారు. కళాశాల ఏర్పాటుకు పీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, బోధన్, రూరల్ ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డిలు ఎంతో కృషి చేశారని అన్నారు. సమావేశంలో రాష్ట్ర క్రమశిక్షణాసంఘం సభ్యుడు జీవి రామకృష్ణ, వేణు, రవి, సాయిలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నుడా చైర్మన్ కేశ వేణు, పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్

జనహిత పాదయాత్ర

ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న సందర్భంగా ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ జిల్లాలో రెండు రోజులపాటు జనహిత పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ఆర్మూర్‌లో జరిగే జనహిత పాదయాత్రలో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



ధర్పల్లిలో కాంగ్రెస్ నాయకులు



ఇందల్వాయిలో కాంగ్రెస్ నాయకులు



సిరికొండలో కాంగ్రెస్ నాయకులు

కల్వర్టు కష్టాలు..

- వర్షాకాలంలో గంగారాంనాయక్ తండాకు నిలిచిపోనున్న రాకపోకలు
- పట్టించుకోని అధికారులు



ఒర్రెపైన ధ్వంసమైన కల్వర్టు

సిరికొండ: రెండేళ్ల క్రితం వరదలకు ఒర్రెపై నిర్మించిన కల్వర్టు కొట్టుకుపోయింది. దీంతో తండాకు వెళ్లడానికి స్థానికులు తాత్కాలికంగా కర్రలు ఏర్పాటు చేసుకున్నారు. కూలిపోయిన కల్వర్టును ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చి చూసి వెళ్లారే తప్ప కొత్త కల్వర్టు నిర్మించలేదు. సిరికొండ మండలం పాకాల గ్రామ పంచాయతీ పరిధిలోని గంగారాం నాయక్ తండాకు వెళ్లే మార్గంలో ఒర్రెపై చాలా ఏళ్ల క్రితం చిన్నపాటి వంతెనను నిర్మించారు. శిథిలావస్థకు చేరిన వంతెన రెండేళ్ల క్రితం జూలైలో కురిసిన భారీ వర్షాలకు వరద ఉధృతికి కూలిపోయింది. దీంతో తండావాసులకు కష్టాలు మొదలయ్యాయి. కల్వర్టు కూలిన ఏడాది నడవడానికి వీలుగా తండావాసులు కర్రలతో తాత్కాలికంగా వంతెన ఏర్పాటు చేసుకున్నారు. ఏర్పాటు చేసుకున్న కర్రలు చెదలు పట్టి విరిగిపోయాయని తండావాసులు తెలిపారు.

గతేడాది వర్షాకాలం అనంతరం తాత్కాలికంగా ఒర్రెలో నడవడానికి వీలుగా మొరం వేశారు. గత నెలలో కురిసిన వర్షాలకు ఒర్రె పారడంతో మొరం కొట్టుకుపోయింది. తండాలో 30 కుటుంబాల వరకు నివాసం ఉంటున్నాయి. పాకాల గ్రామం నుంచి తండా రెండు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. కూలిపోయిన కల్వర్టును అధికారులు పరిశీలించి వెళ్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటు తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టు కూలిపోయిన ఒర్రె చాలా లోతుగా ఉంటుందని, దీని వల్ల మాకు ఇబ్బందులు తప్పేలా లేవని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తండాలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే మా పరిస్థితి ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. భారీ వర్షాలు కురవకముందే ఒర్రెపై కొత్త వంతెనను నిర్మించాలని తండావాసులు జిల్లా అధికారులను కోరుతున్నారు.

వంతెనను నిర్మించాలి



పాకాల నుంచి మా తండాకు వెళ్లే దారిలో వంతెన కూలిపోయి రెండేళ్లు గడిచాయి. కూలిన కల్వర్టు స్థానంలో రాకపోకలకు తాత్కాలికంగా మొరం వేశారు. గత నెలలో కురిసిన వర్షాలకు మొరం కొట్టుకుపోయింది. ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి ఒర్రెపై కొత్త వంతెనను నిర్మించేలా చర్యలు తీసుకోవాలి. – రమేశ్, తండావాసి

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి



విద్యార్థినికి అవార్డు అందిస్తున్న ఏసీపీ, అధికారులు

నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలని ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో గిరిరాజ్ కళాశాలలో పదో తరగతి, ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అకాడమీ ఎక్స్‌లెంట్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు రమావత్‌లాల్‌సింగ్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్, డీఈవో అశోక్, గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ రాంమోహన్‌రెడ్డి, అజయ్, సుభాష్, పవన్, సాయి, సోను, సతీశ్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

జ్వర పీడితులకు మెరుగైన వైద్యం అందించాలి



మోపాల్: కాల్పోల్ గ్రామంలో జ్వర పీడితులకు మెరుగైన వైద్యం అందించాలని మండల ప్రత్యేకాధికారి గోవింద్‌రావు సూచించారు. శుక్రవారం మండలంలోని కాల్పోల్ పాఠశాలలో కొనసాగుతున్న వైద్యశిబిరాన్ని సందర్శించారు. శిబిరంలో అందుతున్న సేవల గురించి బాధితులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటి క్లోరినేషన్ చేయాలని, హై స్పీడ్ యంత్రంతో ఫాగింగ్ చేపట్టాలన్నారు. అనంతరం నర్సింగ్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో రాములు నాయక్‌తో కలిసి పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో డ్రై డే చేపట్టారు. జీపీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్, మోహన్, మెడికల్ సిబ్బంది ఉన్నారు.

సీసీ డ్రెయినేజీ పనులు ప్రారంభం

సిరికొండ: మండలంలోని రూప్లా తండాలో సీసీ డ్రెయినేజీ నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్‌నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రవినాయక్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు జీవన్‌నాయక్, ప్రసాద్, మోజీరాం, గంగాధర్, నాజమ, రాయలు, గంగాధర్, కిషన్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్: హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో 1వ తరగతి ప్రవేశానికి ఎస్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిణి రజిత శుక్రవారం తెలిపారు. ఈనెల 8లోపు కలెక్టరేట్ కార్యాలయంలోని ఎస్సీ సంక్షేమ కార్యాలయంలో దరఖాస్తులను అందించాలన్నారు. ఈనెల 10న జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిన ఎంపిక ఉంటుందని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

డిచ్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా జీపీ కార్యదర్శులు కృషి చేయాలని డిచ్‌పల్లి మండల ప్రత్యేకాధికారి, జెడ్పీ ఇన్‌చార్జి సీఈవో, డీఆర్డీవో సాయాగౌడ్ సూచించారు. శుక్రవారం డిచ్‌పల్లి మండల ప్రత్యేకాధికారిగా డీఆర్డీవో సాయాగౌడ్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజ్‌వీర్ తో కలిసి జీపీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూసి వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేసి లబ్ధిదారులకు సకాలంలో డబ్బులు ఇప్పించాలన్నారు. ఉపాధి హామీ పనులు, వనమహోత్సవం కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్‌వీర్, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, సూపరింటెండెంట్ లింగం నాయక్, ఏపీవో మంజుల, ఏపీఎం రవీందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

దీక్షను విజయవంతం చేయాలి

నిజామాబాద్ నాగారం: బీసీ బిల్లు సాధనకు జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిర్వహించే 72 గంటల దీక్షను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని జాగృతి అధ్యక్షుడు అవంతి కుమార్ అన్నారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్‌లో ఈ నెల 4 నుంచి 7 వరకు ఎమ్మెల్సీ కవిత దీక్ష చేపట్టనున్నారని అన్నారు. ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, యునైటెడ్ పులే ఫ్రంట్ నాయకులు దర్శనం దేవేందర్, తెలంగాణ శంకర్, తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి భరద్వాజ్, నాయకులు పంచరెడ్డి మురళి, హరీశ్ యాదవ్, ఆకాశ్, శోభ, సరిత, రేఖ, రాణి, సంతోష్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు అజయ్, నాయకులు కొట్టూరు చంద్రకాంత్, మీసాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషనల్ హబ్‌గా తెలంగాణ యూనివర్సిటీ



సమావేశంలో మాట్లాడుతున్న పంచరెడ్డి చరణ్

నిజామాబాద్ సిటీ: ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎడ్యుకేషనల్ హబ్‌గా తెలంగాణ విశ్వవిద్యాలయాన్ని మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని టీయూ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పంచరెడ్డి చరణ్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాకు ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల కావాలన్నది పదేళ్ల కల అని, ఈ కల ఇప్పటికి నెరవేరిందన్నారు. దీనికి ప్రధాన కారకులైన సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల మంజూరు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిల చొరవతోనే సాధ్యమైందన్నారు. విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాలు, నూతన కోర్సులు, భవనాల నిర్మాణం వంటి వాటిపై నాటి ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి సాధించామన్నారు. సమావేశంలో టీవీయూఐ కార్యనిర్వాహ క అధ్యక్షుడు లాల్ సింగ్, గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు జైత్‌రామ్, టీఎస్ఎఫ్ అధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ నగర అధ్యక్షుడు అష్రఫ్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, మిరాన్ అలీ, అజయ్, సుభాశ్, కౌశిక్ సాయి, తేజ, పవన్, సాయి, సోను, అశోక్ పాల్గొన్నారు.

యాదవ సంఘం జిల్లా అధ్యక్షులుగా మంజులయాదవ్



నిజామాబాద్ నాగారం: యాదవ సంఘం జిల్లా అధ్యక్షులుగా మంజులయాదవ్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగరంలోని ఇంద్రపురిలో ఉన్న జిల్లా యాదవ సంఘంలో 11 తర్పల ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో మంజుల యాదవ్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యాదవుల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఆమెను సభ్యులు సన్మానించారు. సమావేశంలో బండారి కిశోర్‌యాదవ్, నాగురవియాదవ్, పుప్పాల దేవేందర్‌యాదవ్, రవీందర్ యాదవ్, అశోక్‌యాదవ్, జగన్‌యాదవ్, సాగర్, గంగాధర్, శ్రీనివాస్‌యాదవ్, మల్లయ్యయాదవ్, సంజీవ్‌యాదవ్, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

కొనసాగిన ధ్రువపత్రాల పరిశీలన

నిజామాబాద్ అర్బన్: జిల్లా విద్యాశాఖలోని టీచర్ల పదోన్నతులకు సంబంధించి శుక్రవారం ధ్రువపత్రాల పరిశీలన కొనసాగింది. శనివారం సబ్జెక్టుల వారీగా ఖాళీలను ప్రదర్శించనున్నారు. దీని ప్రకారం పదోన్నతులు కల్పించనున్నారు.

ఒకరితో ఒకరు చెలిమిగా ఉండాలి



సిరికొండ: విద్యార్థులు ఒకరికి ఒకరు చెలిమిగా ఉండాలని ఎంఈవో రాములు సూచించారు. మండల కేంద్రంలోని పీఎంశ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల/కళాశాలలో చెలిమి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ గడ్డం రాజేశ్‌రెడ్డి, జెడ్పీహెచ్ఎస్ పీజీహెచ్ఎం సంధ్యారాణి, వైస్‌ప్రిన్సిపాల్ సౌమిత్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో తీజ్ ఉత్సవాలు



ఇందల్వాయి: మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు స్థానిక గిరిజనులతో కలిసి తీజ్ ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తీజ్ ప్రత్యేకత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ రమేశ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఘనంగా అన్నాబావూసాటే జయంతి

నిజామాబాద్ అర్బన్: నగరంలోని చంద్రశేఖర్ కాలనీలో షాహిర్ అన్నాబావూసాటే జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నుడా చైర్మన్ కేశవేణు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు బరికుంట శ్రీనివాస్, గంగాధర్ గైక్వాడ్, సాయిలు, బట్టువేణు తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో సంబురాలు

తెయూ(డిచ్‌పల్లి): ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజల దశాబ్దాల కల నెరవేరిందని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పానుగంటి సతీశ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ యూనివర్సిటీకి ఇంజినీరింగ్ కళాశాల మంజూరు కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో వర్సిటీ మెయిన్ గేటు వద్ద సంబురాలు చేపట్టారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్, జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శ్రీకాంత్, నాయకులు విజయ్ కృష్ణ, నరేశ్, కార్తిక్, విపుల్, అజయ్, రమణ, సాగర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల పోరాట ఫలితమే..

నిజామాబాద్‌అర్బన్: జిల్లా ప్రజల ఆకాంక్ష, విద్యార్థుల పోరాట ఫలితమే ఇంజినీరింగ్ కళాశాల మంజూరైనట్లు పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్ శుక్రవారం అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నాయకులు నసీర్, సజన్, వివేక్, హర్షిత్, చరణ్ తేజ, శీను, సాయి, విజయ్, గణేశ్, రమేశ్ పాల్గొన్నారు.

యువ కాంగ్రెస్ నాయకులను తయారు చేయాలి

నిజామాబాద్ సిటీ: ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో యువ కాంగ్రెస్ నాయకులను తయారు చేయాలని జిల్లా ఎస్టీ సంఘం అధ్యక్షుడు కెతావత్ యాదగిరి అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివాసీ శిక్షణా శిబిరంలో నేర్చుకున్న అంశాలు ఆయా తండాలు, గూడేలు, గ్రామాల్లో యువతకు తెలియజేయాలని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదివాసీల హక్కులను హరిస్తూ చేపడుతున్న కార్యక్రమాలు ఎండగట్టాలన్నారు. సమావేశంలో కామారెడ్డి జిల్లా చైర్మన్ రాణాప్రతాప్, చంద్రు నాయక్, చాంగుబాయి, కెతావత్ సురేశ్, కెతావత్ ప్రకాశ్ నాయక్ పాల్గొన్నారు.

పలు పాఠశాలల్లో 'బేటి బచావో–బేటి పడావో'

నిజామాబాద్‌అర్బన్: మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో–బేటి పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులను సరైన పోషకాహారం తీసుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమాల్లో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి రసూల్ బీ, శ్రీహరి, మహిపాల్, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఉద్యమిస్తాం

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల హక్కుల సాధనకు ఉద్యమిస్తామని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు సుమన్ అన్నారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో టీఎన్జీవోస్ నాయకులు పాల్గొన్నారు.